www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 274 | శుక్రవారం 14-06-2024 | పేజీలు : 6 | వెల : 1

Circulated By : Hyderabad-Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool

## రుణమాఫీకి కసరత్తు

విధివిధానాల ఖరారుకు మంత్రి వర్గం సమావేశం

రెండు రోజుల్లో నిర్వహించే అవకాశం 5

గడువులోగా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

నిజమైన లబ్ధిదారులకు మేలు జరిగేలా చర్యలు

హెచ్ఎండీఏ ద్వారా నిధులు సేకరించేందుకు సర్కారు ప్రణాళికలు

రియల్ ఎస్టేట్ సంస్థలకు పెద్దపీట

అనుమతులు ఇస్తే భారీగా ఆదాయం సమకూరే అవకాశం

భారీ నిర్మాణాలు, సీఎల్‌యూ కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు





# రియల్ ఆదాయం!



- 111 జీవో ఎత్తివేయడంతో ఊపందుకున్న భూముల క్రయవిక్రయాలు
- ఇప్పటి వరకు కన్జర్వేషన్ జోన్ పరిధిలో ఉన్న భూములు
- రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్‌లకు మార్చాలని ప్రభుత్వానికి వినతులు
- త్వరలోనే పరిశీలించి నిర్ణయం తీసుకోనున్న అధికారులు
- నిబంధనలు పాటించిన వాటికే అనుమతులు ఇచ్చేలా చర్యలు

**హైదరాబాద్, జూన్ 13, (ప్రజాస్వరం):** తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతోంది. అటు పాలన. ఇటు పథకాల అమలు లో దూకుడు ప్రదర్శిస్తోంది.ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి మరో కొత్త నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ కు ఊపు రావడంతో పాటు రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పెరగనుంది. భాగ్యనగరంలో భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా సామాన్య, మధ్యతరగతి వర్గం అడుగులు వేస్తున్నది. వీరి అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ సంస్థలు ఆకర్షణీయమైన, అందుబాటు ధరలతో చేరువవుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే నగరంలో సాధారణ, భారీ నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవంతుల అనుమతుల కోసం నిర్మాణదారులు క్యూ కడుతున్నారు. రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలతో హెచ్ఎండీఏ కూడా తమ ఆదాయ వనరులపై నజర్ పెట్టింది. కొన్ని కీలక ప్రాజెక్టులను చేపట్టనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీ రాగానే సంక్షేమ పథకాలు, గ్యారెంటీలపై దృష్టి పెట్టింది. ఈలోగా ఎన్నికల కోడ్ రావడంతో అన్ని వ్యవస్థలు డీలా పడిపోయాయి.. ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో కాంగ్రెస్ సర్కార్ ఆదాయ వనరులపై దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుత ..మిగతా 2లో



## టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- 25 వేల పోస్టులతో డీఎస్సీ వేయాలి
- కేవలం 11 వేలకే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు 2




## రక్త నిల్వలను పెంచుకోవాలి

- రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకుల బలోపేతం చేస్తాం
- ఐపీఎం సేవల ఆధునీకరణ
- జిల్లా కేంద్రాల్లో బ్లడ్ డొనేషన్ క్యాంపులు చేపట్టాలి
- ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ, సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ 2
- హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష

## గొర్రెల స్కీమ్ పూర్తి వివరాలివ్వండి



- పశుసంవర్ధకశాఖకు ఈడీ లేఖ 6
- రూ. 700 కోట్ల అవినీతి జరిగినట్టు ఏసీబీ గుర్తింపు
- బినామీ ఖాతాలకు డబ్బు మళ్లింపు వివరాల సేకరణ
- గొర్రెల రవాణా కాంట్రాక్టు ఏజెన్సీలపై నా నజర్..



## తొలి సంతకం.. మెగా డీఎస్సీ

- ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతల స్వీకరణ
- సచివాలయంలో ఘన స్వాగతం పలికిన ఉద్యోగులు, సిబ్బంది 5
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై రెండో సిగ్నేచర్



సీతారామ ప్రాజెక్టును పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్

## సీతారామ ప్రాజెక్టు చిరకాల వాంఛ

- రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టినా చుక్క నీరు ఇవ్వలేదు
- పదిలక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందిస్తాం
- గత ప్రభుత్వం విచ్చలవిడిగా ఖర్చు చేసింది 2
- డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్

## కేంద్ర మంత్రులుగా బాధ్యతల స్వీకరణ

- అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి ఆఫీసుకు వెళ్లిన కిషన్ రెడ్డి 2
- విద్యారణ్య భారతీస్వామి సమక్షంలో చార్జ్ తీసుకున్న బండి సంజయ్



## ప్రైవేటుకు దీటుగా.. ప్రభుత్వ స్కూళ్లు

- విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నాం
- బడుల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం
- వైద్య, విద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం
- పంచాయతీ రాజ్ & శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 5



# రక్త నిల్వలను పెంచుకోవాలి

హైదరాబాద్ జూన్ 13 (ప్రజాస్వరం) : రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకులను బలోపేతం చేస్తు ఐపీఎం సేవలను ఆధునికరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకుల పనితీరు ,నిర్వహణ, బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన పనితీరును కలిగిన 14 బ్లడ్ బ్యాంకులను చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం (జూన్ – 14) ను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న బ్లడ్ బ్యాంకులు రక్త నిల్వలను పెంచుకోవాలని, అన్ని జిల్లా కేంద్రాలలో బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన పనితీరును కలిగిన 14 బ్లడ్ బ్యాంకులను చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు అదేసహించారు.సమీక్షలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్లడ్ బ్యాంకుల (63) పనితీరు, నిర్వాహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జూన్ 14 న జరిగే ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాన ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను కోరారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్త నిల్వలను పెంచుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా చోంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ R V కర్ణన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఐపీఎమ్ డైరెక్టర్ డాక్టర్ శివ లీల, మెడికల్ అండ్ హెల్త్ అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ లు పాల్గొన్నారు.

# రియల్ ఆదాయం..!

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిలో ఆదాయాన్ని పెంచుకునే వనరుగా హెచ్ ఎండీఏ సంస్థ కనిపిస్తోంది. ఈ సంస్థ ద్వారా భారీగా నిధులను సేకరించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. అందుకే గత కొంత కాలంగా నిలిపివేసిన భూ మార్పిడులను మళ్లీ తెరపైకి తీసుకొస్తే ఎలా ఉంటుందన్న విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి వివరించారు. గతంలో జరిగిన అవినీతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇస్తే సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా 111 జీఓ ఎత్తివేయడంతో సీఎల్‌యూ కోసం హెచ్ఎండీఏ కు భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. సీఎల్‌యూ అంటే ఒక జోన్ నుంచి మరో జోన్ లోకి మార్పు చేయాలంటే సీఎల్‌యూ తప్పనిసరిగా ఉండాలి. వాటిని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికే అనుమతులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అనుమతులు ఇచ్చే విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కూడా అధికారులు నిర్ణయించారు.హెచ్ఎండీఏ మాస్టర్ప్లాన్లో 12 జోన్లు ఉన్నాయి. 111 జీఓ ప్రాంతాల్లోని 84 గ్రామాలను ఏ జోన్లోకి తీసుకోలేదు. ఈ భూములన్నీ ఆంక్షల మధ్య బయో కన్జర్వేషన్ జోన్లోనే ఉన్నాయి. అయితే వీటికి నాలా కన్వర్షన్కు ప్రభుత్వం అవకాశం కల్పించే అవకాశం ఉండడంతో .. సీఎల్యూ కింద రెసిడెన్షియల్, కమర్షియల్ ఇలా కోరుకున్న జోన్లకు మార్పు చేయాలని పలువురు యజమానులు అప్పట్లో హెచ్ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లోనూ కన్జర్వేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లకు మార్చాలని కొన్ని దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.

# కేంద్ర మంత్రులుగా బాధ్యతల స్వీకరణ

- అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి ఆఫీసుకు వెళ్లిన కిషన్ రెడ్డి
- విద్యారణ్య భారతీస్వామి సమక్షంలో చార్జ్ తీసుకున్న బండి సంజయ్

**న్యూఢిల్లీ జూన్ 13 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలుస్వీకరించారు. సరిగ్గా 11 గంటలకు నార్త్ బ్లాక్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. పదవీ బాధ్యతల కార్యక్రమానికి హాజరై వేద మంత్రోఛ్చరణలతో బండి సంజయ్ కు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ ఆశిస్సులు అందచేసారు. బండి సంజయ్ కు సహచర మంత్రి నిత్యానంద రాయ్ పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా అత్యంత నిరాడంబరంగా అయన బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు తన అధికారిక నివాసంలో బండి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ నుండి భారీగా తరలివచ్చారు. పూలబొకేలు, శాలువాతో సత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సాధారణ ప్రజల రాకతో బండి సంజయ్ నివాసం. కోలాహలంగా మారిందిన

**కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ**

ఢిల్లీ శాస్త్రి భవన్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.దేశంలో విద్యుత్ లేకుండా ఏ పనీ కాదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, విద్యుత్ కోతలు లేకుండా ఉండాలంటే బొగ్గు ఉత్పత్తి పెంచాలన్నారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నామని, రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుదామని, ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు.తెలంగాణ భవన్ బయట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందనం సమర్పించారు. ఆ తర్వాత.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లికూడా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న బండి సంజయ్

# సీతారామ ప్రాజెక్టు చిరకాల వాంఛ

- రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టినా చుక్క నీరు ఇవ్వలేదు
- పదిలక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందిస్తాం
- గత ప్రభుత్వం విచ్చల విడిగా ఖర్చు చేసింది
- డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్

**అశ్వాపురం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 13 (ప్రజాస్వరం) :** అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి సీతారామ ప్రాజెక్టు ప్యూ నుంచి పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫొటో ప్రజెంటేషన్‌ను తిలకించారు. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనుల వివరాలను డిప్యూటీ సీఎం, మంత్రులకు సాగునీటి పారుదల శాఖ అధికారులు వివరించారు.తరువాత మంత్రులు పంప్ హౌస్ పనులను పరిశీలించడానికి వ్యూ పాయింట్ నుంచి బయలుదేరారు ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా చిరకాల వాంఛ. 2600 కోట్లు తో పూర్తి అయ్యే ప్రాజెక్టును 20వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఒక చుక్క నీరు ఇవ్వలేకపోయారు. త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించాం. 52 కాలువను ఎన్ ఎస్ పి కెనాల్ ఎన్మూర్ కి అనుసంధానం. పంపులకు కనెక్షన్ ఇచ్చి ట్రైల్ రన్ స్టార్ట్ చేశాం. వైరా, సత్తుపల్లి కి అనుసంధానం చేసి రాజీవ్ సాగర్ కు కొనసాగుతుంది. ఆగష్టు 15లోపు పూర్తి చేయాలని క్యాలెండర్ ఫిక్స్ చేశామని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1997,98లో దుమ్ము గూడెంగా నామకరణం చేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాజీవ్, ఇందిరా సాగర్ గా మార్చారు. ఆర్ఎస్ సీతారామ ప్రాజెక్టు గా మార్చింది. హెడ్ వర్క్స్ నుండి థర్డ్ పంపు వరకు వాడుకోవచ్చు. ఎక్కువ ఆయకట్టు వచ్చేలా మార్పులు చేస్తున్నాం. రెండు టన్నెల్ తో జూలూరుపాడు వరకు నిధులు మంజూరు చేయాలి. సత్తుపల్లి , వైరాలో రెండు టన్నెల్ పూర్తి చేయాలి. నా కోరిక పది లక్షల ఎకరాలు కు గోదావరి నీళ్ళు ఇవ్వాలని అన్నారు.

పొంగులేటి శ్రీ నివాస రెడ్డి మాట్లాడుతూ అప్పు దొరుకుతుంది అని గత ప్రభుత్వం విచ్చలవిడిగా ఖర్చు పెట్టింది. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడం తో పాటు ప్రజలకు ఉపయోగం చేయాలని అనుకున్నాం. నాటి ప్రభుత్వం ఆలోచన లేకుండా హెడ్ వర్క్స్ నుండి అక్కడ అక్కడ పనులు పూర్తి చేయ లేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి 2600 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేయాలని భావించారు. ఆగష్టు 15 నాటికి వైరా నుండి దిగువన కు లక్షా 20 వేల ఎకరాలు కు నీరు ఇవ్వాలని నిర్ణయిం తీసుకున్నామని అన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబరు 7న తెలంగాణ రాష్ట్రం కు ఇరిగేషన్ మంత్రి ని అయ్యా. గత ప్రభుత్వం అనాలోచితంగా... ప్రణాళికలు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం పని చేసింది. కాళేశ్వరం కు 97వేల కోట్లు ఖర్చు చేస్తే కొత్తగా అయుకట్టు లేదు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల కూడా ఒక ఎకరం కు నీరు ఇవ్వలేదు. కొత్తగూడెం, పినపాక, భద్రాచలం కు అయుకట్టు పెంచే ఆలోచన చేస్తాం. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో.. ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తామని పేర్కొన్నారు.

# రాత పరీక్షా లేకుండానే ఉద్యోగాలు ఇవ్వాలి

**సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన**
**కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల నిరసన**



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల నిరసన

**జగిత్యాల, జూన్ 13 (ప్రజాస్వరం) :** ఆశా వర్కర్లకు ఎలాంటి రాత పరీక్షా లేకుండానే ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు నష్టం కలిగించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సులోచన డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనకు సీఐటీయూ నాయకులు పూర్తి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ఆశాలకు టార్గెట్ ఇస్తూ పని ఒత్తిడి తీసుకువస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్జ్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా ప్రతినెల రెండవ తారీఖునే అందజేయాలని సులోచన కోరారు. వీటితోపాటు ఆశ వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సులోచన కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు ఆత్మకూరి లత, కార్యదర్శి మమత, జిల్లా కమిటీ సభ్యురాళ్లు జీవలక్ష్మి, జ్యోతి, వసంత, సంధ్య, దివ్య, సరిత, రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలను బలోపేతం చేసుకుందాం

- తెలంగాణ ఆర్థిక సంఘంతో కర్ణాటక ఆర్థిక సంఘం భేటీ
- స్థానిక సంస్థల పని తీరుపై చర్చ
- ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘ సమీక్ష

**హైదరాబాద్ జూన్ 13 (ప్రజాస్వరం) :** స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం అవగాహన పెంపొందించుకునేందు తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాలు దృష్టి సారించాయని తెలంగాణా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ ఎండీ సమెల్ల,ఆర్ యస్ పాండేలు పేర్కొన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల పనితీరు పరిశీలన తో పాటు స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు గాను కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణ స్వామి,సభ్యులుయం.డి సమెల్ల,ఆర్ యస్ పాండే ఆధ్వర్యంలో ఆర్థిక సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది.అందులో భాగంగా హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ కాలనీ లోని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో రెండు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధుల బృందం సమావేశమై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సభ్యులు సంకేపల్లి సుదీర్ రెడ్డి,మాలోతు నెహ్రూ నాయక్,యం రమేష్ లతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ లు పాల్గొన్నారు.అదే విధంగా కర్ణాటక రాష్ట్రం నుండి ఆ రాష్ట్ర చైర్మన్ నారాయణ స్వామి సభ్యులు ఎండీ సమెల్ల, ఆర్ యస్ పాండే తదితరులు పాల్గొన్నారు. కర్ణాటకలో స్థానిక సంస్థల పని తీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి ఆ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ వివరించారు.అదే విధగా తెలంగాణా లో స్థానిక సంస్థల పని తీరును తెలుసు కోవడం తో పాటు ఆర్థికంగా బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటించి రెండు రాష్ట్రాలలో స్థానిక సంస్థల పని తీరును మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందం పరస్పరం చర్చించుకొని ఒక అవగాహనకు వచ్చారు.



కర్ణాటక బృందానికి మెమెంటో బహూకరిస్తున్న తెలంగాణా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

# పాఠ్యపుస్తకాల పంపిణీకి బ్రేక్..?

**బుక్స్ వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు**



**హైదరాబాద్ జూన్ 13 (ప్రజా స్వరం) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల పంపిణీ కొత్త గందరగోళానికి దారి తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పాఠ శాలలు పున: ప్రారంభం కావడంతో ఆయా జిల్లాల్లో అధికారులు, ఉపాధ్యాయులు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలు వాటితో పాటు వర్క్ బుక్ లను కూడా పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే పుస్తకాల్లో ప్రచురణకు సంబంధించి కొత్త వివాదం తలెత్తింది. పుస్తకాల్లోని మొదటి పేజీలో ఉండే ముందుమాట మార్చుకుండానే విద్యాశాఖ పుస్తకాలను ముద్రించినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఆ విషయం కాస్త వివాదాస్పదం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పుస్తకాల పంపిణీని నిలిపివేసి, ఇప్పటి వరకు పంపిణీ చేసిన పుస్తకాలను కూడా వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆయా జిల్లాల డీఈవోలకు సమాచారం అందజేసింది.

# టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్ జూన్ 13 (ప్రజాస్వరం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా 25వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఇప్పుడు కేవలం11 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మనఊరు–మనబడి కార్యక్రమాన్ని కొనసాగించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని సూచించారు. స్కూళ్లలో పారిశుధ్య సిబ్బందిని నియమించాలని, బడులకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని కోరారు.

# అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా పెమా ఖండూ

**ఇటానగర్ జూన్ 13 :** అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పెమా ఖండూ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడం వరుసగా ఇది మూడోసారి. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రిగా బిజెపికి చెందిన చౌనా మే కూడా ప్రమాణస్వీకారం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ కెటి పర్నాయక్ వారితో ప్రమాణస్వీకారం చేయించారు. పెమా ఖండూతో పాటు మరో 11 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఖండూ సహా మరో పది మంది క్యాబినెట్ మంత్రులు – బియురామ్ వాహ్గే, న్యాటో దుకామ్, గాబ్రియేల్ డెన్వాంగ్ వాంగ్సు, వాంగ్కి లోవాంగ్, పసాంగ్ దోర్జీ సోనా, మామా నటుంగ్, దాసంగ్లు పుల్, బలో రాజా, కెంటో జిని మరియు ఓజింగ్ టేసింగ్ ఉన్నారు.ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జెపి.నడ్డా, కిరణ్ రిజిజు, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# జూన్ 22న జీఎస్టీ మండలి సమావేశం

**న్యూఢిల్లీ జూన్ 13 :** వస్తువులు, సేవల పన్ను(జిఎస్ టి) మండలి జూన్ 22 న సమావేశం కావాలని నిర్ణయించింది. ఈ సమావేశం ఈ ఏడాది తొలి సమావేశం కానున్నది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం తెలిపారు. ఈ 53వ జిఎస్ టి కౌన్సిల్ సమావేశం జూన్ 22న న్యూఢిల్లీలో జరుగనుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.జీఎస్టి కౌన్సిల్ సాధారణంగా ప్రతి మూడు నెలలకోసారి సమావేశం కావల్సి ఉంటుంది. కానీ 2022 నుంచి ఇప్పటి వరకు కేవలం ఆరు సార్లే సమావేశం అయింది. జరుగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఏజెండా ఏమిటన్నది తెలియలేదు. అయితే రాష్ట్ర ఆర్థిక మంత్రులు కొన్ని పరోక్ష పన్నులను కేంద్ర బడ్జెట్ లో చేర్చాలని కోరవచ్చని అనుకుంటున్నారు.బెట్టింగ్ వాటి మీద జీఎస్టీ 28 శాతం వేయడం వల్ల జిఎస్ టి ఆదాయం గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఆన్ లైన్ గేమింగ్, క్యాసినోలు, గుర్రపు పందేలు వంటి వాటిమీద అధిక జీఎస్టీ విధించబడుతోంది. గుర్రపు పందేలాడేవారికి జీఎస్టీ తో పాటు ఎంట్రీ ఫీజు కూడా గణనీయంగానే ఉంది. హైదరాబాద్ లో ఆఫ్ కోర్సు టోట్ ఎంట్రీ ఫీజు రూ. 150 వరకు ఉంది. రేస్ కోర్స్ మెయిన్ ఎంట్రీ ఫీజయితే దీని కంటే డబుల్ ఉంటుంది. జీఎస్టీ రేట్లు హేతుబద్ధంగా ఉన్నాయా అన్నది ప్రశ్న.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారుణ హత్య

**తిరుపతి, జూన్ 13, (ప్రజాస్వరం):** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గురువారం తెల్లవారుజామున ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలోని ఎగువకురవంకకు చెందిన టీచర్ దొరస్వామిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. ఆయన దిగువ కురవంకలోని ప్రాథమికోన్నత పాఠశాలలో దొరస్వామి ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. కురవంక పార్క్ వద్ద ఆంజనేయ గుడికి సమీపంలో ఇంట్లోని మిద్దెపై ఈ హత్య జరిగింది. మృతుని భార్య కొన్నేళ్ల క్రితం మృతి చెందగా.. ఆయన కుమార్తె హరితతో కలిసి ఉంటున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆయన తలపై ఎవరో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మదనపల్లె డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐ వలీబ్ బసు వివరాలు సేకరించారు. ఎవరో పథకం ప్రకారం దొరస్వామిని దారుణంగా హత్య చేసినట్లు.. మృతదేహం పడి ఉన్న తీరును బట్టి పోలీసులు భావిస్తున్నారు. హత్య జరిగిన సమయంలో ఆయన కుమార్తె ఇంట్లోనే ఉండడంతో ఆమెను విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్లాస్టింగులపై నివేదిక ఇవ్వండి

**సింగరేణి ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా**



కలెక్టర్ భవేష్ మిశ్రాకు సమస్యను వివరిస్తున్న గ్రామస్తులు

**జయశంకర్ భూపాలపల్లి, జూన్13, (ప్రజాస్వరం) :** గుర్రంపేట ఎస్సీ కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు లోని ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గుర్రంపేట గ్రామ ఎస్సీ కాలనీకి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ లో బాంబు పేలుళ్ల సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు, ఆర్డిఓ, ఎంపీడీఓ, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఈ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుంది, ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగిలి పోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, పెద్ద పెద్ద బొగ్గు పెల్లలు పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయి కదా నిజమా కాదా చెప్పాలని ప్రశ్నించారు. సింగరేణి అధికారులు డేంజర్ మార్కు కు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్లు వస్తు న్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ ఉపరితల గానీ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డిగానిపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఇళ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్థులకు నష్టపరిహారం అందించి ఆర్ అండ్ అర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, ఆర్డీవో మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలు

- రక్తదానం చేయడానికి ముందు రక్తదాత హెల్త్ ప్రొఫైల్ తెలుసుకుంటారు. దీంతో ఎప్పటికప్పుడు మనం ఆరోగ్యంగా ఉన్నామో లేదో తెలుసుకునే అవకాశం ఉంటుంది.
- పెద్దపేగు, ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.
- గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి రక్తదానం చేయడం మంచిది.
- కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. రక్తనష్టాన్ని భర్తీచేయడం కోసం 4-8 రోజుల సమయం పడుతుంది. ఆ సమయంలో ఎర్రరక్తకణాల్లో ఉన్న రక్తం శరీరం మొత్తం పునరుద్ధరణను సరిచేస్తుంది.

# ప్రాణదాతలు

- **ఒకరి రక్తంతో ముగ్గురికి ప్రాణదానం**
- **నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం**

**సిద్దిపేట, జూన్ 13 (ప్రజాస్వరం) :** రక్తం.. శరీరానికి ఇంధనంలాంటిది.. జీవన విధానం, పౌష్టికాహార లోపం, వ్యాధి నిరోధక శక్తి మందగించడం, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం ఏర్పడినప్పుడు రక్తం కొరత ఏర్పడుతున్నది. ఆ లోటును పూడ్చేందుకు ఒకే ఒక్క అవకాశం.. రక్తం ఎక్కించడం. రక్తదానం చేసేవాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చు. ఆరోగ్య సమాజం కోసం ఇప్పుడు రక్తదాతలు అవసరం.

కొంతకాలంగా రక్తదానంపై సామాజిక స్పృహ పెరుగుతున్నా, చైతన్యం రావల్సిఉంది. ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...రక్తం ప్రాధాన్యం తెలిపేందుకు, రక్తదానంపై అవగాహన పెంచడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏడాది జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.

**ముగ్గురికి ప్రాణం పోయవచ్చు..**

ఒక వ్యక్తి దానం చేసే రక్తం.. ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తున్నది. రక్తం ఇవ్వగానే దాన్ని వివిధ కాంపోనెంట్లుగా విభజిస్తారు. దాత నుంచి సేకరించే రక్తాన్ని హోల్‌బ్లడ్ అంటారు. ఆ రక్తంలో ప్లాస్మా, ప్లేటెట్స్, తెల్లరక్త కణాలు, ఎర్ర రక్తకణాలు కలసిన ద్రవం వంటివన్నీ ఉంటాయి. ఒక హోల్ బ్లడ్‌ను కనీసం మూడు రకాల కాంపోనెంట్లుగా విడదీస్తారు. అప్పుడు ఒక్కరి రక్తమే కనీసం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. దీనిని మరిన్ని కాంపోనెంట్లుగా విడదీసే అవకాశం ఉంటే మరికొందరి ప్రాణాలు కాపాడుతుంది.

### ఎవరు చేయొచ్చు..

ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 ఏండ్లలోపు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయ్యొచ్చు. కొందరు ఒక్కసారి రక్తం ఇవ్వడానికే భయపడిపోతుంటారు. కానీ ఒక వ్యక్తి తన జీవిత కాలంలో దాదాపు 168సార్లు రక్తదానం చేయ్యొచ్చు. మత్తు మందులకు అలవాటుపడినవారు, హెపటైటిస్ బీ, సీ, హెచ్ఐవీ, రక్తపోటు అధికంగా ఉన్నవారు మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ రక్తం ఇవ్వడానికి అవకాశం లేదు. ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మహిళలైతే ఆరు నెలలు, పురుషులు మూడు నెలల తర్వాతే రెండోసారి రక్తం ఇవ్వాల్సి ఉంటుంది. శరీర బరువు సగటున 45 కేజీలున్నవారు రక్తదానం చేయవచ్చు. వీరిలో హిమోగ్లోబిన్ కనీసం 12.5 గ్రాములు ఉంటేనే రక్తదానం చేయాలి.



## హరీశ్ రావుకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు..!



**సిద్దిపేట, జూన్ 13 (ప్రజాస్వరం):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది.



## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

**ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి**

**సిద్దిపేట, జూన్ 10 (ప్రజాస్వరం) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏసీపీ సుమన్ కుమార్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ వినయ్ సాగర్ సిబ్బందితో కలిసి సిద్దిపేటలో తరుచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను పరిశీలించారు. పట్టణంలోని రాజీవ్ రహదారి పరిసర ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ కుంకుమ మిల్లు చౌరస్తా, రంగీలా దాబా చౌరస్తా, రాజీవ్ రహదారి సీఏఆర్ హెడ్ క్వార్టర్ చౌరస్తా, సిరిసిల్ల రోడ్డు రేణుక ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా ప్రదేశాలను సందర్శించారు. ప్రమాదాల నివారణ గురించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ... ప్రమాదాల నివారణ గురించి త్వరలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సైన్ బోర్డులు , రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక సిగ్నల్స్, రంబుల్ స్ట్రిప్స్, ఇల్యూమినేషన్ టవర్లు, ఏర్పాటుకు నివేదికలు పంపిస్తామని తెలిపారు. త్వరలో పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.

## వాహన మరమ్మత్తుల్లో వేగం పెంచండి

**వాహన షెడ్డును తనిఖీ చేసిన మేయర్ సుధారాణి**

**హన్మకొండ, జూన్ 13 (ప్రజాస్వరం):** వాహనాల మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హనుమకొండ బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్డును గురువారం మేయర్ తనిఖీ చేసారు. వాహనాల మరమ్మత్తుల నిర్వహణ తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తుల కోసం షెడ్డుకు వచ్చే వాహనాలలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి పంపించాలన్నారు. షెడ్డు లోకి వచ్చే వాహనాల నమోదు రిజిస్టర్ ను మేయర్ పరిశీలించారు. ఎన్నికల కోడ్ మూలంగా 44 వాహనాల మరమ్మత్తులో కొంత జాప్యం జరిగిందని అధికారులు మేయర్ కు వివరించారు. వాహనాల లేమి వల్ల శానిటేషన్ పై తీవ్ర ప్రభావం ఉం టుందని, త్వరగా రిపేర్ చేయాలన్నారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వాహన షెడ్డులో ఏర్పాటు చేయనున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులు వెంటనే పూర్తి చేయా లని అధికారులని ఆదేశించారు. కార్యక్రమంలో ఈ ఈ సంజయ్ కుమార్, డి ఈ సంతోష్ బాబు, ఏఈలు మేనక, సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** తెలంగాణ రాష్ట్ర క్యాడర్‌కు కేటాయించబడిన ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డితో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధనా, విస్తరణ విభాగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహిస్తోన్న కోర్సులు తదితర అంశాల గురించి రిజిస్ట్రార్ వారికి వివరించారు. తెలంగాణ, వ్యవసాయానికి సంబంధించి పలు వివరాలు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పిల్లలతో చెరువులో దూకిన తల్లి

**తల్లీ కూతురు క్షేమం..కుమారుడు మృతి**

**సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌లో ఘటన**

**సంగారెడ్డి, జూన్ 13 (ప్రజాస్వరం) :** భార్యాభర్తల మధ్య తరచూ నెలకొంటున్న గొడవలతో విరక్తి చెందిన భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ఘటనలో తల్లి కూతురు ప్రాణాలతో బయటపడగా మూడేళ్ల కొడుకు ప్రాణాలు కోల్పోయాడు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువులో ఈ ఘటన చోటుచేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం చందానగర్ కు చెందిన శ్వేత, విద్యాధర్ రెడ్డి భార్యభర్తలిద్దరూ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. వీరికి మూడేళ్ల వయసు గల పాప శ్రీహా, శ్రీ హాన్స్ కవలపిల్లలు ఉన్నారు. భార్యభర్తలిద్దరి మధ్య గొడవలు జరగడంతో తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి శ్వేత నిన్న రాత్రి స్కూటీపై అమీన్ పూర్ పెద్ద చెరువు వద్దకు వచ్చారు. తన పిల్లలతో కలిసి ఒక్కసారిగా చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పెట్రోలింగ్ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జానకిరామ్, కానిస్టేబుల్ ప్రభాకర్ గుర్తించి తల్లి, పాపను ప్రాణాలతో బయటకు తీశారు. చెరువులో మునిగిపోయిన బాబు శ్రీహన్స్ కోసం గాలించగా గురువారం ఉదయం మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టనున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## ట్యాంకర్, ఆటో ఢీ.. ఒకరు మృతి

**వికారాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను సిమెంటు ట్యాంకర్ ఢీ కొట్టిన ప్రమాదంలో కిష్టయ్య అనే ఒక వ్యక్తి మృతి చెందాడు. నవపేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన వ్యక్తి పని నిమిత్తం వికారాబాద్ కు ఆటోలో వస్తుండగా ఈ ఘటన జరిగింది. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ ఆటోను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధం

- **వరంగల్ ఎంపీ కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హన్మకొండ, జూన్ 13 (ప్రజాస్వరం) :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్-2024 ప్రారంభం సందర్భంగా నిర్వహించిన 3 కే రన్ కార్యక్రమం విజయవంతమైంది. ఉదయం 7 గంటలకు క్లబ్ ఆవరణ నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు నిర్వహించిన 3 కే రన్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ అమర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. క్లబ్ నుండి ప్రారంబమైన 3 కే రన్ ఆర్ట్స్ కాలేజ్ కు చేరుకుంది. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలను అతిథులు లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అద్యక్షతన జరిగిన సమావేశంలో వర్ంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటీపడుతూ పనిచేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను తన దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని అన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, కక్కెర్ల అనిల్ కుమార్, గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణు వర్ధన్, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మెదక్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా..

- **రఘునందన్ మాటల మనిషి కాదు.. చేతల మనిషి**
- **నన్ను ఓడించేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు.**
- **మాజీ సీఎం కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు చేసింది.**
- **మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**మెదక్, జూన్ 13 (ప్రజాస్వరం):** మెదక్ ప్రజలకు జీవిత కాలం రుణపడి ఉంటానని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయంసాధించిన తర్వాత మొదటిసారిగా ఎంపీ రఘునందన్ రావు మెదక్ జిల్లాలో అడుగుపెట్టారు. జిల్లాకేంద్రంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుండి బాలాజీ గార్డెన్స్ వరకు బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలాజీ గార్డెన్ లో విజయోత్సవ సభలో ఎంపీ రఘునందన్ రావు కు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... తన గెలుపు బూతు కమిటీ అధ్యక్షుల గెలుపు అని, రఘునందన్ గెలిస్తే మా పెరు ఢిల్లీ కి వినిపిస్తదని చాలా మంది కష్టపడ్డారని అన్నారు. మెదక్ రైల్వే ర్యాక్ పాయింట్ పేరుకు మాత్రమే ఉందని దాన్ని కార్యరూపంలోకి తీసుకుని వస్తానని అన్నారు. ప్రజల గొంతుకగా పార్లమెంట్ లో కొట్లాడుతానని, అభివృద్ధి చేస్తానని అన్నారు. రఘునందన్ మాటల మనిషి కాదు చేతల మనిషి అన్నారు. ఎన్నికల్లో ఓడించేందుకు పైసలు, మందు ఓపెన్ గా పంచినా తనను గెలిపించారని అన్నారు. పార్లమెంట్ లో గొప్ప నేతల పక్కన కూర్చునే అవకాశం కల్పించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని తప్పకుండా గెలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి వెయ్యి కోట్లు ఖర్చు పెడితే వాటిని లెక్కచేయకుండా ప్రజలు నన్ను గెలిచారని, రాజకీయాల్లో రాణించాలంటే ఆత్మ విశ్వాసం ఉండాలనీ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మీద ఈడీ కేసు నమోదైందని అన్నారు. దుబ్బాకలో దెబ్బ కొట్టిన అని ఆరడుగుల హరిశ్ ఎగిరిందు ఇప్పుడు మెదక్ లో రఘునందన్ గెలిచి చూపించాడని అన్నారు. జనం గుండెల్లో ఉన్నాం కాబట్టి గెలిచామని అన్నారు. మెదక్ అసెంబ్లీ లో పాపన్నపేట మినహాయిస్తే అన్ని మండలాల్లో మెజార్టీ వచ్చిందనీ అన్నారు. మెదక్ మున్సిపాలిటీ బీజేపీ గెలవాలని, ఆత్మవిశ్వాసం ఉంటే ఈజీగా గెలువొచ్చని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక






# బడి బస్సు బాగేనా ?

- స్కూల్ బస్‌ల ఫిట్‌నెస్‌పై ఆర్టీఏ నజర్
- జిల్లాలో రెండో రోజూ కొనసాగిన తనిఖీలు
- నిబంధలకు విరుద్ధంగా
- తిరుగుతున్న వాహనాలపై కొరడా
- రాజేంద్రనగర్‌లో 5, చేవెళ్లలో 2, బాలాపూర్‌లో రెండు బస్సులను
- సీజ్ చేసిన అధికారులు

**రంగారెడ్డి, జూన్ 13 (ప్రజాస్వరం) :** బడి బస్సు బాగేనా? అంటే ఆలో చించాల్సిందే. ఎందుకంటే అన్ని బస్సులు బాగుంటాయా.. ఏదో ఒకటీ అరా బాగుంటాయి.. పలు బస్సులకు కనీసం ఫిట్‌నెస్ ఉండదు..అయినా ఆగుతూ..ఊగుతూ ఏడాదంతా తిరిగేస్తాయి.. ఇలాంటి స్కూల్ బస్సులపై రవాణాశాఖ దృష్టి సారించింది. పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో ప్రైవేట్ బడి బస్సులకు బ్రేక్ పడింది. అయితే ఈ సమయంలో బస్సుకు అవసరమైన అనుమతుల రెన్యువల్స్, కండీషన్ చెకింగ్ వంటివి చేసుకోవాలి. మళ్లీ బడులు తెరిచేనాటికి అన్ని విధాలుగా ఫిట్‌గా ఉండే వాహనాన్ని విద్యార్థులకు సిద్ధం చేయాలి. ఇప్పటికే సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది. నిన్నటి నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవడంతో విద్యార్థులను తరలించే బస్సులను అధికారులు పరీక్షిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండో రోజు స్కూల్ బస్సులపై తనిఖీలు కొనసాగుతున్నాయి. రాజేంద్రనగర్, శంషాబాద్, చేవెళ్ల, బాలాపూర్, కొండాపూర్, మేడ్చల్, ఇబ్రహీంపట్నంలో స్కూల్ బస్సులపై ఫోకస్ పెంచిన అధికారులు మోటర్ వాహనాల చట్టానికి విరుద్ధంగా తిరుగుతున్న బస్సులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఆర్సీ, పర్మిట్, ఫిట్నెస్, ఫయర్ నియంత్రణ యంత్రాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలిడిటీ చెక్ చేస్తున్నారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన డ్రైవర్లు స్కూల్ బస్సులు నడపకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈక్రమంలోనే రాజేంద్రనగర్‌లో 5, చేవెళ్లలో 2, బాలాపూర్‌లో రెండు బస్సులను అధికారులు సీజ్ చేశారు.







# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**ములుగు, జూన్ 13 (ప్రజాస్వరం) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని, ప్రతి పేద వారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం, ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఉచిత వసతితో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి, డిఈఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎంఈఓలు, విద్యార్థిన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బుర్రా వెంకటేశం మెయిల్ ఐడీ హ్యాక్



**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** రాష్ట్ర విద్య, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మెయిల్ ఐడీ హ్యాకింగ్‌కు గురైందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు మోసగాళ్లు ఈ మెయిల్ ఐడీని హ్యాక్ చేయడం ద్వారా ఉద్యోగులు, సాధారణ ప్రజలకు మెయిల్స్ పంపుతూ డబ్బులు అడుగుతున్నారని, ఇటువంటి వాటికి స్పందించకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఈ-మెయిల్, వాట్సాప్ ద్వారా ఎవరైనా సంప్రదిస్తే వెంటనే వాటిని బ్లాక్ చేయాలని, ఇలా మోసపూరిత మెయిల్స్ పంపేవారిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.



# రాష్ట్రవ్యాప్తంగా మహిళాశక్తి క్యాంటీన్లు

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** తెలంగాణలోని మహిళలకు రాష్ట్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి వెల్లడించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామైక్య సంఘాలకు ఈ క్యాంటీన్ల నిర్వహణ అప్పగిస్తామన్నారు. కలెక్టరేట్లు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్యాంటీన్ల నిర్వహణపై మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు.




# ఏసీబీ వలలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్

**రూ.3 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ దొరికిండు**

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** లంచం తీసుకుంటూ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. రూ.3 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ కేసు విషయంలో సుధాకర్ మూడు లక్షలు డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు వల పన్ని సుధాకర్ నగదు తీసుకుంటుండగా పట్టుకుని అరెస్టు చేశారు. అనంతరం సీసీఎస్ కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు.



# విద్యాశాఖలో బదిలీలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** విద్యాశాఖలో బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ కోరారు. గురువారం బ్రిజేష్ ఆధ్వర్యంలో ఉన్నత విద్య శాఖ కార్యదర్శి, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొద్ది సంవత్సరాలుగా బదిలీలు చేపట్టలేదన్నారు. ఈ నేపథ్యంలో విద్యా సంవత్సరం కళాశాలలో ప్రారంభానికి ముందే బదిలీలపై నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ సంగీ రమేష్, డాక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు నోటీసులా..?



**బీఆర్ఎస్ నేత దాసోజు శ్రావణ్ సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ**


**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత దాసోజు శ్రావణ్ గురువారం బహిరంగ లేఖ రాశారు. పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా మీ పరిపాలన చాల అధ్వాన్నంగా మారిందని అన్నారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్తు అందించిన మాజీ కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు సంజాయిషీ నోటీసులా? అని నిలదీశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు సంజాయిషీ నోటీసులా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి , మీ ప్రతీకార రాజకీయాలను పక్కనపెట్టి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని దాసోజ్ శ్రావణ్ హితవు పలికారు.



# హైటెక్ వ్యభిచారం గుట్టురట్టు

**రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు**

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం):** హైదరాబాద్‌లో హైటెక్ వ్యభిచారం గుట్టురట్టయ్యింది. బంజారాహిల్స్‌లోని ప్రముఖ హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ముఠాను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఐదుగురు ఆర్గనైజర్లు, ఆరుగురు విటులను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి రూ.89 వేల నగదు, 22 చెక్కులు, 2 బైక్‌లు, 2 కార్లు, 18 సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి అమ్మాయిలను తీసుకొచ్చిన నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో సూర్యకుమారి, విజయశేఖర్ రెడ్డి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు.



# జంతు వధ ఆపాలి

**పోలీసులకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం) :** బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



# హైదరాబాద్‌లో వర్షం

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజాస్వరం):** నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. సైదాబాద్, సంతోష్ నగర్, కాంచన్‌బాగ్, ఉప్పుగూడ, గౌలిపురా, ఛత్రినాక, లాల్‌దర్వాజ, షాలిబండ, బేగంపేట, ప్యారడైజ్, చిలకలగూడ, అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీగా వాన పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు రోడ్లపైకి చేరడంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవా ల్టి నుంచే స్కూల్స్ మొదలుకావడంతో విద్యార్థులు కూడా ట్రాఫిక్‌లో ఇబ్బంది పడ్డారు. కాగా, నైరుతి రుతుపవనాల విస్తరణతో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336.
Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154

# పింఛన్ పెంపు ఏమాయే?

- 100 రోజుల్లోనే ఇస్తామని 6 నెలలైనా ఊసెత్తని కాంగ్రెస్..?
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ (ప్రజాస్వరం) :** జూన్ 13 : రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తాం. అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. 44 లక్షల మందికిపైగా లబ్ధిదారులు దివ్యాంగులు దాదాపు 5 లక్షల మంది, రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం. అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదని పేర్కొన్నారు.. వందరోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదు. ఎప్పుడెప్పుడు పెరిగిన పింఛను అందుకుందామా.? అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తుంటే పాతపద్ధతిలోనే పైసలు వేసి చెయ్యిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా 2 వేల పింఛన్‌ను 4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించింది. 4 వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను 6వేలకు పెంచుతామని చెప్పింది. ఈ హామీలను 100 రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికి 180 రోజులైంది. రాష్ట్రంలో అన్నిరకాల పింఛన్ల లబ్ధిదారులు మొత్తం 44లక్షల మంది ఉన్నారు. వీరంతా పెరిగిన పింఛన్ ఎప్పుడు అందుతుందా.? అని ఎదురుచూస్తున్నారు. వీరిలో దాదాపుగా ఐదు లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. మిగతావారిలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గౌడ, హెచ్ఐవీ, బోధకాలు బాధితులు, డయాలసిస్ రోగులు ఉన్నారు. నిరాటంకంగా ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం సమాజంలో నిస్సహాయులుగా ఉన్న వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదట పింఛన్‌ను వెయ్యికి పెంచి అందించింది. రెండో టర్మ్‌లో 2 వేలకు పెంచింది. 2014 నవంబర్‌లో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించి కరోనా లాంటి కష్టకాలంలోనూ నిరాటంకంగా అందించింది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు,చేనేత కార్మి కులు, కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందజేసిం ది. 2015 మార్చి బీడీ కార్మికులకు, 2017 ఏప్రిల్ నుంచి ఒంటరి మహిళలకు, 2018 ఏప్రిల్‌ని ఫైలేరియా బాధితులకు, 2022 ఆగస్టు నుంచి డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను వర్తింపజేసింది. త్వరలోనే పింఛన్ల చెల్లింపునకు సిద్ధమవున్న కాంగ్రెస్ ప్రభుత్వం,పాత విధానం లోనే వెళ్లేందుకు యోచిస్తున్నట్టు సమాచారం. 44లక్షల మంది లబ్ధిదారులకు పింఛను ఇవ్వా లంటే నెలకు సగటున వెయ్యి కోట్ల చొప్పున ఖర్చవు తుందని, ఇప్పుడా మొత్తాన్ని రెట్టింపు చేయడం వల్ల మరో వెయ్యి కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశా రు. కొత్తగా అసరా పింఛను కోసం ప్రజాపాల నలో చేసిన దరఖాస్తులన్నీ అటకెక్కినట్టు తెలుస్తు న్నది. ఉన్న పింఛన్లను పెంచి ఇవ్వడంపైనే దృష్టిపెట్టని ప్రభుత్వం, కొత్తవి ఎలా ఇస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## రైతు రుణమాఫీ అమలుపై విధివిధానాల
# ఖరారుకు మంత్రివర్గ సమావేశం

### ఈ నెల 15 లేదా 18న జరిగే అవకాశం



**హైదరాబాద్ (ప్రజాస్వరం) జూన్ 13:** రాష్ట్రంలోని రైతులకు ఆగస్టు 15లోపు 2 లక్షల రుణమాఫీ అమలుపై విధివిధానాల ఖరారుకు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ నెల 15 లేదా 18న సమావేశం జరిగే అవకాశం ఉంది. రుణమాఫీ అమలుకు అవసరమైన ప్రభుత్వపరమైన నిర్ణయాలపై సమావేశంలో చర్చించి. వెల్లడించనున్నట్లు తెలిసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిర్ణీత గడువులోగా రుణమాఫీని ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యాంశంగా చేపట్టారు. పంట పండించే ప్రతి పేద రైతుకు లబ్ధి చేకూరేలా రుణమాఫీ ద్వారా చేయూత అందించేలా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతు కుటుంబాలను ఆదుకునేలా మార్గదర్శకాలు ఉండాలని భావిస్తున్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం గడువులోగా రుణమాఫీ చేసేందుకు సన్నాహాలు చేయాలని ఇటీవల వ్యవసాయ, ఆర్థిక శాఖాధికారులను సీఎం ఆదేశించారు. రుణమాఫీ అమలుకు ఎన్ని నిధులు అవసరం.. అందుబాటులో ఉన్న వనరులు, నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. రుణమాఫీ అమలుకు ఏ తేదీని కటాఫ్‌గా తీసుకోవాలి. అర్హులైన రైతుల గుర్తింపునకు విధివిధానాలు ఎలా ఉండాలనే అంశంపై కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్రంలో గతంలో రుణమాఫీ అమలైన తీరును పరిశీలించటంతో పాటు అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, కేంద్రం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలకు అనుసరించిన పద్ధతులను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. వాటి వల్ల ప్రయోజనాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు. కిసాన్ సమ్మాన్ నిధి అమ లు తీరుపైనా దృష్టి. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా దేశంలో అర్హులైన రైతులం దరికీ ఏటా 6 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్‌పర్సన్లు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించేవారిని ఈ పథకం నుంచి మినహాయించింది. రాష్ట్రంలో రుణమాఫీ అమ లుకు అటువంటి ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలా.? తద్వా రా అసలైన రైతులకు మేలు జరుగుతుందా.? ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలంటే ఎలాంటి విధివిధానాలుండాలి.? అన్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం విశ్లేషణ చేస్తోంది. వీటన్నింటిపైనా వచ్చే వారం జరిగే మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి. నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

## తిరుమలలో నిత్యం గోవింద నామస్మరణ
# ప్రతిధ్వనించాలి

### త్వరలో హైదరాబాద్ తరహాలో అమరావతి పునః నిర్మాణం
### 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా తెలుగు ప్రజలు
### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**తిరుమల (ప్రజాస్వరం) జూన్ 13:** దేశం, రాష్ట్రంలోని ప్రజలందరు సిరిసంపదలతో ఆనందంగా జీవించాలని, ఆర్థిక అసమానతలను తొలగించి, త్వరలో "పేదరిక రహిత రాష్ట్ర స్థాపనకు శక్తిని" ప్రసాదించమని శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలోని శ్రీ గాయత్రీ నిలయం విశ్రాంతి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎం మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్ర రాజ్యంగా ఆవిర్భవిస్తుందని, ఇందులో తెలుగువారిని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు తనకు శక్తిని ప్రసాదించమని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. తాను ఈ ప్రాంత స్థానికుడు కావడంతో ప్రతి రోజు శ్రీవేంకటేశ్వర స్వామి స్మరణతోనే తనకు రోజు ప్రారంభమవుతుందన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తన పాఠశాల, కళాశాల రోజుల్లో శ్రీనివాసమంగాపురం, తిరుపతికి నడిచి వెళ్లే సమయంలో తిరుమల శ్రీవారిని స్మరించుకున్నట్లు చెప్పారు. "శ్రీవేంకటేశ్వర స్వామి తమ కులదైవమని, గతంలో తనపై జరిగిన క్లైమోర్ మైన్ దాడి, గత ఐదేళ్లలో రాజకీయ దాడులతో సహా తన జీవితంలో ఎదుర్కొన్న అన్ని పోరాటాలు, సవాళ్లను శ్రీవారి ఆశీర్వాదం మరియు నా కుటుంబ సభ్యుల మద్దతుతో తాను ధైర్యంతో అధిగమించానన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి క్షీణించిందని, శ్రీవేంకటేశ్వరుని అనుగ్రహంతో మనమందరం కలిసి పునఃరుద్ధరించాలన్నారు. ఈ ప్రక్షాళన కార్యక్రమాన్ని "తిరుమల పవిత్రతను కాపాడటం"తో ప్రారంభించాలనుకుంటున్నట్లు తెలిపారు. తిరుమలను ప్రతి హిందూ భక్తుడు తన జీవితకాలంలో తప్పక సందర్శించాల్సిన పుణ్యక్షేత్రంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకునన్నారు. తిరుమలలో అనునిత్యం గోవింద నామ స్మరణ మాత్రమే ప్రతిధ్వనించాలని ఆ దిశగా తాను అడుగులు ముందుకు వేస్తారని తెలిపారు. ఈ లక్ష్యాలన్నింటిని సాధించడానికి తగినంత శక్తిని అనుగ్రహించమని తాను శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు పునరుద్ఘాటించారు.

## సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు

**వెలగపూడి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలగపూడిలోని సచివాలయంలో సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం జూన్ 13 సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సంబంధిత దస్త్రంపై సంతకం చేసి అధికారికంగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు.

### ఇకపై 4.0 పాలన : చంద్రబాబు

రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఒక చారిత్రాత్మక తీర్పును ప్రజలు తమకు ఇచ్చారన్నారు. నిన్న ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోని ప్రముఖులు హాజరవ్వడం చాల సంతోషంగా ఉందన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం తరువాత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తరువాత చేపట్టిన తొలి ప్రెస్ మీట్ ఇది. ఈ సందర్భంగా అనేక విషయాలను పంచుకున్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి తన కులదైవమని చెప్పారు. తాను ఏ పని సంకల్పించినా ఒక్క నిమిషం ఆ స్వామిని తలుచుకునే కార్యక్రమం చేపడతానన్నారు. తాను చదువుకునే రోజుల్లో తిరుమలకు నడుచుకుంటూ వచ్చేవాళ్లమని పాత రోజులు గుర్తు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆశీసులతో అంచెలంచెలుగా ఎదిగానన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పిచేందుకు తిరుమల చేరుకునే సమయంలో ఘాట్ రోడ్డులో బాంబుదాడులు జరిగిన అంశాన్ని ప్రస్తావించారు. ఆ ఘటనలో తనను వెంకటేశ్వరస్వామి బ్రతికించారని కీర్తించారు. ఈ రాష్ట్రానికి, ఈ జాతికి మరింత సేవ చేయాల్సి ఉందని తనను ప్రాణాలతో బ్రతికించారని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నదే తన లక్ష్యం అన్నారు. భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ధ్యేయమన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో.. సృష్టించిన సంపద ప్రతి పేదవాడికి చేరవేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తానన్నారు. పేదరికం లేని దేశం తద్వారా పేదరికం లేని రాష్ట్రాన్ని తీసుకురావాలన్న స్ఫూర్తితో పనిచేస్తానన్నారు. ఉదయాన్ని లేచిన వెంటనే వెంకటేశ్వరస్వామిని ఈ అంశాలపై ధ్యానం చేస్తానని వివరించారు. తిరుమలకు వస్తే వైకుంఠానికి వచ్చిన అనుభూతి కలుగుతుందని.. ఇక్కడ ఓం నమో నారాయణాయ మంత్రం తప్ప ఇంకేమీ వినిపించకూడదన్నారు. పవిత్రమైన తిరుమలను అపవిత్రం చేయడం సరికాదన్నారు. గత ఐదేళ్లలో తిరుమలను అధ్వాన్నంగా మార్చారని విమర్శించారు. వెంకటేశ్వర స్వామిని ఊరూరు తిప్పుతూ.. పెళ్లి, పేరంటాలకు తీసుకెళ్లారన్నారు. ఇకపై తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తామని పేర్కొన్నారు. తిరుమల కొండపై నాన్ వెజ్ తీసుకొచ్చారని ఆరోపించారు. నేటి నుంచి ప్రజాపాలన మొదలైందని చెప్పారు. ఇకపై 4.0 పాలన ఎలా ఉండబోతుందో మీరే చూస్తారు అంటూ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా
# ప్రభుత్వ పాఠశాలలు

### పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**ములుగు, హైదరాబాద్ (ప్రజాస్వరం) జూన్ 13 :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్దులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రైవేట్ పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుది ద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూ య సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు,ఉచిత భోజనం, ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్దులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చుడానికి కృషి చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాదిస్తున్నారని, మహనీయుల జీవిత చరిత్ర , వారు చేసిన కృషి, సాధించిన విజయాలు విద్యార్దులకు పాఠ్య అంశాలుగా బోధించాలని మంత్రి సూచించారు. గ్రామాలలోఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లీష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్య ద్వారా వచ్చే విజ్ఞానాన్ని ఎవరు దోచుకోలేరని, విజ్ఞానం తరగని నిధి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాలు విద్యార్దులకు అందుబాటులో ఉన్నారని ,పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాటశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కొరకు జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు. 2024-25 విద్య సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏక రూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటికోసం ప్రభుత్వం ఒక జత కు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని జిల్లాలో మొత్తం ఈ విద్య సంవత్సరంలో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా మౌలిక వసతుల కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లను నూతనంగా నియమించి మౌలిక వసతుల కల్పన కొరకు సుమారు రూ.6.91కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నాం అని పాఠశాలలో 95% పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్దులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి లక్ష్య సాధనకు కృషి చేసి తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచేవిధంగా విద్యను అభ్యసించాలని విద్యార్దులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి,డి ఈ ఓ పాణిని, డీఎస్పీ రవీందర్,మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎం ఈ ఓ లు, విద్యార్థిన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో కన్నడ నటులు అరెస్టు

**బెంగళూరు :** ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ తూగుదీప నటి పవిత్ర గౌడ తమ అభిమానిని హత్య చేసిన కేసులో అరెస్టు చేశారు. అభిమాని రేణుకా స్వామి మృతదేహం జూన్ 9న బెంగళూరు డ్రెయిన్లో లభ్యమైంది. దర్శన్కు చెందిన జీపుతో సహా హత్యకు ఉపయోగించిన కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దర్శన్ ను మైసూర్ ఫామ్హౌస్ లో అరెస్టు చేసారు. ఈ కేసుకు సంబంధించి దర్శన్తో పాటు మరో 11 మంది నిందితులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## భూపాలపల్లి జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**భూపాలపల్లి (ప్రజాస్వరం), జూన్ 13 :** తెలంగాణ జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఓవర్టెక్, మద్యం తాగి నడపడం, అతి వేగం తదితర కారణాల వల్ల ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎందరో అమాయకులు బలవుతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. తాజాగా ఈరోజు భూపాలపల్లి జిల్లా దామర కుంట, విలాసాగర్,గ్రామాల మధ్య ఈరోజు మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమా దం చోటుచేసుకుంది. దామర కుంట నుండి గంగారం వైపు బైకుపై వెళ్తున్న అట్ల బాపు, విలాసాగర్ గ్రామానికి చెందిన కాపర బోయిన రాజయ్య అవసరం నిమిత్తము విలాసాగర్ నుండి దామరకుంట వెళుతున్న క్రమంలో రెండు బైకు లు ఎదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు కింద పడి పోగా, వారి వెనకాలే వస్తున్న ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి ఇద్దరు వ్యక్తుల పై నుండి వెళ్లిపోవడంతో అట్ల బాపు అక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలతో ఉన్న రాజయ్య ను కాటారం ప్రభుత్వ ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయా డు. సంఘటన స్థలానికి చేరు కున్న కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన మరికొన్ని వివరాలు తెలియవలసి ఉంది.

# ఏడుగురు దొంగలు తుపాకులతో కాల్పులు

### ధైర్యంగా ఎదుర్కొన్న ఎస్ఐ



**కోల్ కతా జూన్ 13 :** పశ్చిమ బెంగాల్ లో ఏడుగురు దొంగలు జ్యువెలరీ షాపును లూటీ చేయడానికి వచ్చారు. అప్పుడు ఎస్ఐ గుర్తించి వారిపై కాల్పులు జరిపారు. ఏడుగురు దుండగులు సదరు ఎస్ఐపై కాల్పులు జరిపిన కూడా ధైర్య సాహసాలతో వారిని ఎదుర్కొన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% పశ్చిమ బెంగల్ లో రాణిగంజ్‌లో ఓ జ్యువెలరీ షాపులో చోరీకి చేయడానికి ఏడుగురు దొంగలు చొరపడ్డారు. అయితే అదే సమయంలో వ్యక్తిగత పని నిమిత్తం అటువైపు వచ్చిన ఎస్ఐ మేఘనాథ్ మోండల్ షాపులోకి దొంగలు చొరబడ్డారని గమనించాడు. రూ.4 కోట్ల విలువైన సొమ్మును కాజేసి బయటకొచ్చిన దొంగలపై ఎస్ఐ మేఘనాథ్ కాల్పులు జరిపాడు. అతడి దెబ్బకి బెదిరిపోయిన దొంగలు సగం సొమ్ము అక్కడే వదిలేసి పారిపోయారు. ఎస్ఐ కాల్పులు జరిపినప్పుడు ఓ దొంగ కడుపులో బుల్లెట్ దిగడంతో కింద పడిపోయాడు. వెంటనే గాయపడిన దొంగను మరో మరో ఇద్దరు దుండగులు బైక్ పై తీసుకెళ్లారు. నిందితుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## గొర్రెల పంపిణీ స్కీమ్‌లో..

# 700 కోట్ల అవినీతి

### దృష్టి పెట్టిన ఈడీ

**హైదరాబాద్, (ప్రజాస్వరం) జూన్ 13 :** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత బయటపడిన గొర్రెల పంపిణీ స్కీమ్‌లో అక్రమ నగదు రవాణా జరిగిందని గుర్తించిన ఈడీ అధికారులు పూర్తి వివరాలు కావాలని తెలంగాణ సీఐడీ అధికారులకు లేఖ రాశారు. గొర్రెల స్కామ్ లో జరిగిన 700 కోట్ల అవినీతి జరిగిందని పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్టు ఆధారాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన వివరాలు ఆదా రంగా ఈడీ పిఎంఎల్ఏ యాక్ట్.. కింద గొర్రెల స్కామ్ పై విచారణ చేపట్టాలని నిర్ణయించింది. గొర్రెల స్కీమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అందివ్వాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఈడీ లేఖరాసింది. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీ పథకం లబ్దిదారుల వివరాలు, గొర్రెల కొనుగోలు కోసం ఏయే జిల్లాల్లో ఏ అధికారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అయింది.. ఎంత జమ చేశారు వంటి వివరా లను చెప్పాలని ఆదేశించింది. గొర్రెల రవాణా లో కాంట్రాక్టు కుదుర్చుకున్న ఏజెన్సీల వివరాలు ఈ కుంభ కోణానికి కారకులు ఎవరు.. ఎవరె వరి పాత్ర ఉంది.. రికార్డ్స్ లో తప్పుడు లెక్కలు వంటి వాటి వివరాలు కూడా కోరింది. రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ మాజీ సీఈవో, గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సంస్థ మాజీ ఎండీ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్ లను ఇప్పటికే అరెస్టు చేశారు. వీరు ఈ కుంభ కోణానికి కారకులు ఎవరు.. ఎవరెవరి పాత్ర ఉంది.. రికార్డ్స్‌లో తప్పుడు లెక్కలపై వారి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. గొర్రెలు అమ్మిన రైతుల ఖాతాలకు కాకుండా ఇతర బినామీల ఖాతాలకు డబ్బు మళ్లింపుపై వివరాలు సేకరిస్తున్నారు. మనీలాండరింగ్ జరిగిందని ఈడీకి ఈ కేసులో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. స్వచ్ఛందగా తెలంగాణ ఏసీబీ పోలీసులు నమోదు చేసిన కేసులో ఈడీ వివరాలు అడిగిందంటేనే ఓ సంకేతం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయవర్గాలంటున్నాయి. తలసాని శ్రీనివాస్ యాదవ్ స్కాం జరిగినప్పుడు సంబంధిత మంత్రిగా ఉన్నారు. కేసు ఆయ నదగ్గరకే వెళ్తుందన్న చర్చ జరుగుతోంది.

అరెస్టు అయిన ముగ్గురు వెల్లడించిన అంశాలతో త్వరలో మరికొందర్ని అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కేసీఆర్ పై ఈడీ కేసు

- ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (ప్రజా స్వరం) జూన్ 13 :** మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ ఎం.రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు. కాసేపటి క్రితమే ఆ కేసు నమోదైందని అన్నారు. అనంతరం కేసీఆర్‌ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారుఅంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘన్పూర్ మండలం ముత్తాయి పల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు. తర్వాత మెదక్ పట్టణంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

## నీట్ కౌన్సెలింగ్‌పై స్టే ఇవ్వబోం : సుప్రీం

**న్యూఢిల్లీ, జూన్ 13, (ప్రజా స్వరం) :** నీట్ యూజీ 2024 కౌన్సెలింగ్‌పై స్టే ఇవ్వబోమని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ నీట్ కౌన్సిలింగ్ నిలిపివేతకు గురువారం (జూన్ 13) నో చెప్పింది. 'కౌన్సెలింగ్ కొనసాగుతుంది. మేము దానిని ఆపం. వారికి మళ్లీ ఎగ్జామ్ జరిగితే అంతా సజావుగా మారుతుంది. కాబట్టి భయపడాల్సిన పనిలేదని' సుప్రీం కోర్టు పేర్కొంది. నీట్ యూజీ పరీక్ష సమయంలో నష్టపోయిన సమయాన్ని భర్తీ చేయడానికి 'గ్రేస్ మార్కులు' పొందిన 1563 మంది అభ్యర్థుల ఫలితాలను సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎన్టీయే విచారణ సమయంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. గ్రేస్ మార్కులు పొందిన 1,563 నీట్ యూజీ అభ్యర్థుల స్కోర్‌కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకుందని, ఆ ప్రకారంగా ఈ విద్యార్థులకు గ్రేస్ మార్కులు తొలగిస్తామని సుప్రీంకోర్టు కి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. వీరికి మరోసారి పరీక్ష రాసే అవకాశం కూడా కల్పిస్తామని వెల్లడించింది. జూన్ 23న పరీక్షలు నిర్వహించి, జూన్ 30లోపు ఫలితాలు ప్రకటిస్తామని ఎన్టీయే అత్యున్నత ధర్మాసనానికి తెలిపింది. కాగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పేపర్ లీక్ ఆరోపణలతో పాటు ఫలితాల వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. నీట్ ఎగ్జామ్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని స్పష్టం చేసింది. క్యాన్సిల్ చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటుందని, అలాగే కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టేకు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది. పరీక్షపై వస్తున్న ఆరోపణలకు సమాధానాలు కావాలని ఎన్టీయేను ధర్మాసనం ఆదేశించింది. ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలపై వివరణ ఇవ్వాలంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది.మే 5న నీట్ యూజీ-2024 ప్రవేశ పరీక్ష జరిగింది. అయితే మొదట జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పిన అధికారులు.. అంతకంటే ముందే జూన్ 4న రిజల్ట్ విడుదల అయ్యాయి. నీట్ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. దీంతో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో కేంద్రం నలుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది.నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై దాఖలైన పిటిషన్లపై జూన్ 13న విచారణ జరిపిన సుప్రీంకోర్టు వెబ్‌కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని స్పష్టం చేసింది . ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 6 నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జూన్ 12న ఇదే అంశంపై ఢిల్లీ హైకోర్టులోనూ విచారణ జరిగింది. ఢిల్లీ హైకోర్టు కూడా కౌన్సెలింగ్‌పై స్టేను నిరాకరిస్తూ..తదుపరి విచారణను జులై 5కి వాయిదావేసిన సంగతి తెలిసిందే.



### ఆరుగురు టాపర్ల వివాదమే కారణం..

ఈ ఏడాది మే 5న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ యూజీ -2024 పరీక్షకు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. నీట్ యూజీ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జూన్ 4న వెల్లడించింది. ఫలితాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఏకంగా 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. అందులోనూ హర్యానాలో ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఒకేసారి ఒకే కేంద్రం నుంచి ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫిజిక్స్ వాలా విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పాండే పిటిషన్‌తో పాటు మరో రెండు పిటిషన్లపై జూన్ 13న విచారణ సుప్రీంకోర్టు విచారణ జరిపింది.

### పేపర్ లీకైనట్లు కాదు : ఎన్టీఏ డీజీ

నీట్ యూజీ 2024 ప్రవేశ పరీక్షలో 63 అవకతవకలకు పాల్పడినట్లు తేలిందని ఎన్టీఏ డీజీ సుబోధ్ సింగ్ తెలిపారు. వారిలో 23 మందిని పరీక్ష సమయంలోనే డిబార్ చేశామన్నారు. మిగిలిన 40 మంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచామని ఆయన తెలిపారు. కేవలం కొంతమంది అవకతవకలకు పాల్పడినంత మాత్రానా పరీక్ష పేపర్ లీక్ అయినట్లు కాదని ఆయన స్పష్టంచేశారు. ఇలాంటి ఆరోపణల వల్ల నీట్ పరీక్ష విశ్వసనీయత ఏమాత్రం దెబ్బతినదని సుబోధ్‌సింగ్ అన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు

# సద్వినియోగం చేసుకోవాలి

- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..
- పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహణ
- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్
- మెగా జాబ్ మేళాకు సుమారు 8000 మంది హాజరు



**సిరిసిల్ల, (ప్రజా స్వరం) :** యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60 కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్. ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికి తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. అనంతరం విప్ మాట్లాడ్డుతూ.. డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్-1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీఎస్సి చేపట్టునున్నామని, తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా,ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. దుబాయ్ ప్రతినిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉపయోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడ్డుతు. యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడివుండాలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐ లు యాదగిరి,రమేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్ఆర్‌లు, నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి, (ప్రజాస్వరం) జూన్ 13 :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాలైన పలిమెల, మహ ముత్తారం, కాటారం మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదిక గురించి సమీక్షించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరియైన సదుపాయాలు లేని వాటికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబటిపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నానని తెలియజేశారు. అలాగే ఎక్కడైతే జాతీయ ప్రమాణాల నివేదికకు ఎంపిక కాబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సదుపాయాల కల్పనకు కొరకు నిధులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే మూడు నెలల వర్షాకాలం సీజన్లో వైద్యాధికారులకు వాహన అలవెన్స్ ఇస్తామని, అలాగే వర్షాకాలంలో అన్ని గ్రామాలలో క్షేత్ర పరిశీలన కొరకు ఏఎన్ఎం లకు మరియు అంగన్వాడీ సూపర్వైజర్స్‌కు మెడికల్ ఆఫీసర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మాత శిశు సంరక్షణలో భాగంగా లింగ నిష్పత్తి తేడా ఉన్నందున మెడికల్ ఆఫీసర్లు అందరినీ వాటి పై సమీక్ష చేయాల్సిందిగా ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజుడేవిడ్, చిట్యాల సూపరిన్టెండెంట్, డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, (ప్రజా స్వరం) :** జిల్లా కేంద్రంలోని 4 వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని తేల్చి అక్రమ నిర్మాణాలు అయితే చర్యలు తీసుకోవాలని గురువారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్‌కు సమీపంలోని జగిత్యాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 4 లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పక్కదారి పట్టించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నిర్మాణాన్ని అనుమతులు తీసుకున్నారా ? లేదా అనుమతులు లేకుండా చేశారా అనేది విచారణ జరిపించాలని సూచించారు. ఒక వేళ అనుమతి ఉంటే అనుమతి ప్రకారం నిర్మాణమా, అక్రమ నిర్మాణామా తేల్చి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఏమైనా అక్రమ నిర్మాణంపై విచారణ చేసి సంబంధిత వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, (ప్రజా స్వరం) :** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. గురువారం కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదేవిధంగా 100% పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

## లా సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 13, (ప్రజా స్వరం) :** తెలంగాణలోని లా కాలేజీల్లో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీలాసెట్, పీజీఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు నేడు (జూన్ 13న) విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ సాయంత్రం 4 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### ర్యాంక్ కార్డు ఇలా డౌన్‌లోడ్ చేసుకోవాలి

- లాసెట్ ర్యాంకు కార్డు కోసం అభ్యర్థులు మొదట అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి- lawcet.tsche.ac.in
- అక్కడ హోంపేజీలో కనిపించే 'Download Rank Card' అనే లింక్ మీద క్లిక్ చేయాలి.
- అక్కడ లాగిన్ పేజీలో అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి 'View Rank Card' బటన్ మీద క్లిక్ చేయాలి.
- వివరాలు నమోదుచేయగానే లాసెట్ ర్యాంక్ కార్డు కంప్యూటర్ స్క్రీన్ మీద దర్శనమిస్తుంది.
- అభ్యర్థులు ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్రింట్ తీసుకొని భవిష్యత్ అవసరాల కోసం భద్రపర్చుకోవాలి.

టీజీలాసెట్, పీజీఎల్‌సెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ జూన్ 3న నిర్వహించిన సంగతి తెలిసిందే. మొత్తం మూడు సెషన్లలో పరీక్షలు నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 12.30 నుంచి 2.00 గంటల వరకు రెండో సెషన్‌లో, సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్‌లో పరీక్షలు జరిగాయి. టీఎస్ లాసెట్, పీజీఎల్‌సెట్ పరీక్షలు తొలి రెండు సెషన్లు కలిపి మొత్తం 68 కేంద్రాల్లో నిర్వహించారు. ఇందులో తెలంగాణలో 64 కేంద్రాలు, ఏపీలో 4 కేంద్రాలు ఉన్నాయి. ఇక మూడో సెషన్ పరీక్షలను మొత్తం 50 కేంద్రాల్లో నిర్వహించారు. ఇందులో తెలంగాణలో 46 కేంద్రాలను, ఏపీలో 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల కోసం మొత్తం 50,684 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మూడేళ్ల లా కోర్సు కోసం 36,079 మంది, ఐదేళ్ల లా కోర్సు కోసం 10,197 మంది, ఎల్ఎల్ఎం పరీక్ష కోసం 4,408 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 50,684 మంది అభ్యర్థులకు గాను.. 40,268 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలో మొత్తం 79.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### అర్హత మార్కులు..

లాసెట్ 2024 ప్రవేశ పరీక్షలో కనీస అర్హత మార్కులను 35 శాతంగా నిర్ణయించారు. అంటే 120 మార్కులకుగాను 42 మార్కులు తప్పనిసరిగా వచ్చి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి అర్హతమార్కులు లేవు. అదేవిధంగా పీజీఎల్‌సెట్ ప్రవేశ పరీక్షలో కనీస అర్హత మార్కులను 25 శాతంగా నిర్ణయించారు. అంటే 120 మార్కులకుగాను 30 మార్కులు సాధించాల్సి ఉంటుంది. అయితే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి అర్హతమార్కులు లేవు.

### 8 వేలకుపైగా సీట్లు అందుబాటులో..

ఈసారి మూడేళ్ల ఎల్ఎల్‌బీ, అయిదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులతోపాటు రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సులకు సంబంధించి 8 వేలకుపైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో కన్వీనర్ కోటా సీట్లు 7 వేల వరకు ఉన్నాయి. ఇందులో మూడేళ్ల ఎల్ఎల్‌బీకి సంబంధించి రాష్ట్రంలోని 22 కళాశాలల్లో 4,790 సీట్లుబీ ఐదేళ్ల ఎల్ఎల్‌బీకి సంబంధించి రాష్ట్రంలోని 19 కళాశాలల్లో 2,280 సీట్లుబీ రెండేళ్ల పీజీ లాడిగ్రీకి సంబంధించి రాష్ట్రంలోని 17 కళాశాలల్లో మొత్తం 930 సీట్లు అందుబాటులో ఉన్నాయి.